క్లుప్తంగా

వ్యవసాయ అధికారిగా మధుసూదనరావు



చింతపల్లి: మండల వ్యవసాయాధికారిగా తుచ్చా మధుసూదన రావు నియమితుల య్యారు. రెండేళ్లుగా ఇక్కడ విధులు నిర్వహి స్తున్న శ్రీనివాసరావుకు ఇటీవల శ్రీకాకుళం జిల్లాకు రేగడి ఆముదాల వలసకు బదిలీ అయింది.ఆ స్థానంలో జీకే వీధిలో విధులు నిర్వహిస్తున్న మధుసూదన రావును నియమించారు.ఈ మేరకు శుక్ర వారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

వైఎస్సార్‌సీపీ నేత గంగరాజుకు పరామర్శ



గంగరాజును పరామర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

సాక్షి,పాడేరు: అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్సార్‌సీపీ పాడేరు నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు దూసురు గంగరాజును వైఎ స్సార్‌సీపీ నాయకులు పరామర్శించారు.పార్టీ పాడేరు మండల అధ్యక్షుడు,గొందూరు సర్పం చ్ సీదరి రాంబాబు,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బసవన్నదొర,సర్పంచ్‌లు గెమ్మెలి అప్పలకొండ,సోమెలి లక్ష్మణరావులు కక్కి గ్రామానికి శుక్రవారం వెళ్లి గంగరాజు, అతని భార్య ఎంపీటీసీ మీనాను పరామర్శించారు.

పిట్టలపాడులో పాఠశాలను ఏర్పాటు చేయాలి

- పీజీఆర్ఎస్‌లో బూదరాళ్ల సర్పంచ్ వినతి
- 40 మంది పిల్లలున్నా పాఠశాల లేదని ఆవేదన



పీజీఆర్ఎస్‌లో ఉన్నతాధికారికి అర్జీ అందజేస్తున్న సర్పంచ్, గ్రామస్తులు

కొయ్యూరు: మండలంలోని పిట్టలపాడులో పాఠశాలను ఏర్పాటు చేయాలని బూదరాళ్ల సర్పంచ్ , వార్డు సభ్యుడు సంజీవ్, గ్రామస్తులు శుక్రవారం పీజీఆర్ఎస్‌లో అర్జీ అందజేశా రు.40 మంది విద్యార్థులున్న పిట్టలపాడులో పాఠశాల లేకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని వారు వివ రించారు. ఒక వేళ పాఠశాల ఏర్పాటులో జాప్యం జరిగితే గతంలో మాదిరిగా ఎన్ఆర్ ఎస్‌టీసీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు కనీసం అక్షరాలు నేర్చుకునేందుకు అవకాశం ఉంటుందని కోరారు. దీనిపై ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందిం చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెందిన మర్రి ఈశ్వరరావు, చంటిబాబు ,శివ రావు,కొర్రా రమణ, జోగిరాజు పాల్గొన్నారు.

జె.నాయుడుపాలెంలో 70 మందికి వైద్య పరీక్షలు



రోగులకు మందులు పంపిణీ చేస్తున్న సిబ్బంది

రోలుగుంట: మండలంలో జె.నాయుడుపాలెం లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు. ఈ శిబిరంలో 70 మంది రోగులకు బూరుగుపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి బి. చరిస్మా వైద్య పరీక్షలు చేశారు. వీరిలో పది మందికి రక్త పరీక్షలు చేసి, ఇద్దరికి జ్వరం ఉన్నట్టు గుర్తించారు. మరో 16 మంది జ్వరపీ డితులకు చికిత్స చేసి, తీసుకోవాల్సిన ఆహార నియమాలు సూచించారు. మిగతా వారికి అవ సరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు.

వాటర్ ప్లాంట్‌ను పరిశీలించిన డీఈ

మాకవరపాలెం: మండలంలోని వజ్రగడలో వృథాగా ఉన్న మినరల్ వాటర్ ప్లాంటును శుక్ర వారం ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ జయరాం పరిశీలిం చారు. గ్రామస్తులకు శుద్ధ జలాలు అందించేం దుకు ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ చాలా కాలంగా నిరుపయోగంగా ఉంది. ఈ నేపథ్యంలో స్థానికుల విజ్ఞప్తితో శుక్రవారం ఆర్‌డ బ్ల్యూఎస్ డీఈ పరిశీలించారు. దీనికి మరమ్మ తులు చేపట్టి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



కర్రల పాకలో అమ్మకాలు చేస్తున్న గిరిజన మహిళలు



ముంచంగిపుట్టులో శిథిలమైన సంత షెడ్లు

వారపు సంతల్లో సమస్యల చింత

- కనీస సౌకర్యాలు కరువు
- వర్షాలతో అవస్థలు పడుతున్న వ్యాపారులు,ప్రజలు
- పాకల్లోనే వ్యాపారం
- ముంచంగిపుట్టులో శిథిలావవస్థలో సంత షెడ్లు
- వసతులు కల్పించాలని గిరిజన రైతుల విజ్ఞప్తి

ముంచంగిపుట్టు: వారపు సంతల్లో సమస్యలు రాజ్య మేలుతున్నాయి. వ్యవసాయ, అటవీ ఉత్పత్తుల అమ్మకాలకు ప్రధాన కేంద్రాలు వారపు సంతలే. కానీ సంతల్లో ఎటువంటి కనీస సౌకర్యాలు లేక పోవడంతో ఇటు వ్యాపారులు, అటు కొనుగోలు దారులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో సంత ప్రాంగణాలు బురదమయంగా మారుతుండడంతో వ్యాపారులు, కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రు.ముంచంగిపుట్టు మండల కేంద్రంతో పాటు జోలాపుట్టు,లక్ష్మీపురం,భూసిపుట్టు,బంగారుమెట్ట పంచాయతీ కేంద్రాల్లో వారపు సంతలు జరుగుతా యి.గిరిజనులు కర్రలతో ఏర్పాటు చేసుకునే పాక ల్లోనే వ్యాపారాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఎండకు,వానకు ఇబ్బందులు పడుతూనే గిరిజన రైతులు కూరగాయాలతో పాటు అటవీ ఉత్పత్తు లను విక్రయిస్తున్నారు.

కానరాని సౌకర్యాలు

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో నిర్మించిన **సంతషెడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. పైకప్పు రేకులు పాడైపోవడంతో పాటు గోడలు శిథిలమవడంతో షెడ్లు నిరుపయోగంగా మారాయి. సంత ప్రాంగణంలో సీసీ రోడ్లు లేకపో వడంతో వర్షం నీరు దుకాణాల్లోకి చేరి నరుకులు** పాడైపోతున్నాయి. బురదతో నిండిపోతుండడం తో రైతులు, కొనుగోలుదారులు ఫీట్లు చేయవలసి వస్తోంది. లక్ష్మీపురం,భూసిపుట్టు,బంగారుమెట్ట వారపు సంతల్లోనూ ఇదే పరిస్థితి. పాకలు వేసుకుని వాటిపై టార్పలిన్లు కప్పి దుకాణాలు నిర్వహిస్తున్నారు. సంతకు వచ్చే గిరిజనులు తాగు నీటికి సైతం ఇబ్బందులు పడుతున్నారు.ముంచం గిపుట్టు వారపు సంత ప్రాంగణలో మాత్రమే తాగు నీటి బోరు ఉంది. భూసిపుట్టు, బంగారుమెట్ట,లక్ష్మీ పురం వారపు సంతల్లో ఎటువంటి తాగునీటి సౌకర్యం లేదు. ఇప్పటికైనా అధికారులు వారపు సంతలపై ప్రత్యేక దృష్టి పెట్టి,మౌలిక సదుపాలు కల్పించాలని మండలవాసులు కోరుతున్నారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి



వారపు సంత ప్రాంగ ణాల్లో కనీస సౌకర్యాలు లేక రైతులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. పాకల్లోనే దుకాణాలు నిర్వహించవలసి వస్తోం ది.వర్షం పడితే సంతప్రాంగణం బురదమయం గా మారుతోంది. మండలంలో జరిగే వారపు సం తల్లో షెడ్లు నిర్మించాలి,తాగునీటి బోర్లు ఏర్పాటు చేయడంతో పాటు సీసీ రోడ్లు వేయాలి.

– సీసా సుభాష్‌చంద్ర, కించాయిపుట్టు పంచాయతీ, ముంచంగిపుట్టు మండలం

సమస్యల పరిష్కారానికి చర్యలు



వారపు సంతల్లో సమస్య లను ఇప్పటికే గుర్తించాం. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.ము ఖ్యంగా సంత ప్రాంగ ణాల్లో షెడ్లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపించాం.తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం.

– సూర్యనారాయణమూర్తి, ఎంపీడీవో, ముంచంగిపుట్టు



వర్షంతో బురదమయంగా మారిన సంత ప్రాంగణం



ముంచంగిపుట్టులో వారపు సంత

ఆరోగ్య కేంద్రాలకు చేరిన అంబులెన్సులు



ఆర్వీ నగర్ ఆస్పత్రికి చేరిన అంబులెన్స్

సాక్షి ఎఫెక్ట్..

గూడెంకొత్తవీధి: మండలంలో ఆర్వీ నగర్, గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అంబు లెన్స్‌లు చేరుకున్నాయి. ఈనెల పదిన 'వేతలు తీరేనా' అనే శీర్షి కతో అంబులెన్స్‌లు లేని వైనంపై 'సాక్షి'లో ప్రచురితమైన కథనా నికి స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు తగిన చర్యలు తీసుకోవడంతో అంబులెన్స్‌లు శుక్రవారం ఆయా ఆస్పత్రులకు చేరుకున్నాయి. నెల రోజుల కిందట సర్వీసింగ్‌కు వెళ్లిన అంబులెన్స్‌లను తిరిగి ఇప్పుడు ఆయా పీహెచ్‌సీలకు తీసుకొచ్చారు.

ముమ్మరంగా సాగుదారుల గుర్తింపు సర్వే



సర్వే చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

మాకవరపాలెం: బంజరు సాగుదారుల గుర్తింపు నకు చేపట్టిన సర్వే ముమ్మరంగా సాగుతోంది. మం డలంలోని రాచపల్లి రెవెన్యూలోని సర్వే నంబర్ 737లో సుమారు 1500 ఎకరాల బంజరు భూమి ఉంది. దీనిని గత 40 ఏళ్లకుపైగా రామన్నపాలెం, వెంకయ్యపాలెం, చినరాచపల్లి, రాచపల్లి, వెంకటా పురం, ధర్మవరం, మాకవరపాలెంతో పాటు పలు గ్రామాలకు చెందిన రైతులు సాగు చేసుకుంటు న్నారు. ఈ నేపథ్యంలో గత వారం రోజులుగా సాగుదారులను గుర్తించేందుకు రెవెన్యూ అధికా రులు సర్వే చేస్తున్నారు. సాగులో ఉన్న భూమి, రైతుల పేర్లను నమోదు చేస్తున్నారు. ఇప్పటివరకు 170 మంది రైతులు సాగు చేస్తున్న 350 ఎకరాల భూమిని సర్వే చేసినట్టు వీఆర్వో సాంబశివరావు శుక్రవారం తెలిపారు.

పేదల అభ్యున్నతికి కృషి చేసింది వైఎస్సార్‌సీపీయే

మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మిపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి



మాట్లాడుతున్న నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రకాశ్, చిత్రంలో వెంకటేశ్వరరావు, ఎంపీపీ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీరత్నం

గంగవరం : పేద ప్రజల అభ్యున్నతికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే కృషి చేసిందని, కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసింది ఏమీ లేకపో యినా కూటమి నాయకులు కల్లబొల్లి కబుర్లు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని గం గవరం మండల వైఎస్సార్‌సీపీ నాయకులు విమర్శించారు. వైఎస్సార్‌సీపీ మండల కార్యా లయ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రంపచోడవరం నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాతపూడి ప్రకాశ్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యెజ్జు వెంకటే శ్వరరావు, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి తదితరులు మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రంపచోడవరం నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి, గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పన, గిరిజనుల సంక్షేమం, గ్రామాల్లో సమస్యల పరి ష్కారానికి రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగుల పల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత బాబు ఎంతో కృషి చేశారన్నారు. వేలాది మంది గిరిజన రైతులకు పోడు భూములకు హక్కు కల్పించారని చెప్పారు. నియోజకర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన తమ నాయకులపై మండల కూటమి నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలన్నారు. ఇప్పటికై నా మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబా బులపై బురదజల్లే కార్యక్రమాన్ని మానుకోకపోతే రాబోయే కాలంలో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి అప్పుడు మాట్లాడాలన్నారు. జెడ్పీటీసీ బేబీ రత్నం, వైస్ ఎంపీపీ గంగాదేవి, ఎంపీటీసీ సభ్యులు వెంకటల క్ష్మి, కనకలక్ష్మి, సర్పంచులు కె.అక్కమ్మ, కె.లక్ష్మి, నేషం మరిడమ్మ, రమణమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి సూరంపూడి ఏడుకొండలు, మండల ఇన్ చార్జ్ సీహెచ్.రఘునాథ్, నాయకులు బాబ్జి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధార్‌లో నమోదుపై అవగాహన

గూడెంకొత్తవీధి: చిన్నారుల వివరాలను ఎలా ఆధా ర్‌లో నమోదు చేయాలో ఎంపీడీవో ఉమామహేశ్వ రరావు అవగాహన కల్పించారు. శుక్రవారం పం చాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో పుట్టిన తేదీ లేని వారికి ఎలా సర్టిఫికెట్లు ఇవ్వాలో ఆయన వివరిం చారు.

స్మార్ట్ విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయవద్దు

అడ్డతీగల: స్మార్ట్ విద్యుత్ మీటర్లను ఇళ్లకు ఏర్పా టుచేసే ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం ఉమ్మడి తూర్పుగో దావరి జిల్లా ఉపాధ్యక్షుడు ఐ.రమణ శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు, విద్యుత్ చార్జీల పెంపు సమస్యలపై ఈనెల 13వ తేదీ ఆదివారం విజయవాడలోని ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సదస్సు,ధర్నా,ర్యాలీలలో విద్యుత్ వినియో గదారులు,ప్రజాసంఘాలు,వివిధ వర్గాల నేతలు పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారుల నడ్డి విరిచే విధానాలను వ్యతిరేకించవలసిన అవసరం ఉందన్నారు.

వ్యవసాయ పనుల్లో రైతులు బిజీబిజీ



దారపల్లిలో వరి నాట్లు వేస్తున్న గిరి మహిళలు

ముంచంగిపుట్టు: విస్తారంగా వర్షాలు కురుస్తుండ డంతో మండలంలో రైతులు వ్యవసాయ పనుల్లో బిజీగా ఉన్నారు. దమ్ము చేస్తూ, వరినాట్లు వేస్తు న్నారు. మెట్టు భూముల్లో సైతం దుక్కులు చేస్తు న్నారు. గిరిజనులంతా ఐక్యంగా వరి నాట్లు వేస్తూ వ్యవసాయ పాటలు పాడతూ సందడి చేస్తు న్నారు.దీంతో ఏ గ్రామం చూసినా వ్యవసాయ పనులతో సందడిగా కనిపిస్తోంది.



సిందిపుట్టులో వరి నారు సిద్ధం చేస్తున్న మహిళలు

జనాభా పెరుగుదలను నియంత్రించాలి



చింతపల్లి డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న అధ్యాపకురాలు సంతోషి



లాగరాయిలో ర్యాలీ నిర్వహిస్తున్న డాక్టర్ పావని, సిబ్బంది

కూనవరం: జనాభా పెరుగుదలను నియంత్రిం చాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యుడు రాజీవ్ అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా కూన వరంలో శుక్రవారం ర్యాలీ, పాత బస్టాండ్ సెం టర్‌లో మానవహారం నిర్వహించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా పెరుగు దల వల్ల వచ్చే నష్టాలను వివరించారు. బిడ్డకు బిడ్డకు మధ్య కనీసం మూడు సంవత్సరాల ఎడం ఉండాలని సూచించారు. ఇందుకోసం దంపతులు నోటి మాత్రలు, ఐయూడీ, నిరోధులు, కాపర్ టీ వంటి పద్ధతులు పాటించవచ్చని సూచించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ డి. శ్రీనివాస రావు, జి. సీతమ్మ, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎం లు, ఎంపీహెచ్ఏయం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

చింతపల్లి: స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.అనంతరం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సి పాల్ విజయభారతి మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ,వనరులు,పర్యావరణం తదితర అం శాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసపాత్రుడు,



కూనవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

అధ్యాపకులు డాక్టర్ కెజియారాణి, లీలా పావని, ఎన్ఎస్ఎస్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: ప్రపంచ జనాభాదినోత్సవం సంద ర్భంగా మండలంలోని లాగరాయిలో శుక్రవారం వైద్య సిబ్బంది ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ బి. పావని మాట్లాడుతూ గర్భధారణకు ప్రణాళిక అవసరమన్నారు. బిడ్డకు బిడ్డకు కనీసం 3 సం వత్సరాల ఎడం ఉండేలా తల్లులు జాగ్రత్త పడాలని సూచించారు. వివాహవయస్సు యువతులకు 18 సంవత్సరాలు, యువకులకు 21 సంవత్సరాలు కచ్చితంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్యవతి, ఆశ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

షిర్డీ సాయినాథుని మందిరానికి ఇత్తడి మెట్లు బహూకరణ



షిర్డిసాయినాథునికి అందజేసిన ఇత్తడి మెట్లు

మాడుగుల రూరల్: కె.జె.పురం జంక్షన్‌లో ఉన్న కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలోని షిర్డీసా యినాథుడి మందిరానికి గ్రామానికి చెందిన ఎంపీ టీసీ సభ్యుడు భీశెట్టి శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతులు ఇత్తడి మెట్లను శుక్రవారం విరాళంగా అందజేశారు. గతంలో సాయినాథునికి ఇత్తడి సిం హాసనం, మకర తోరణం, రాతి ద్వారం అందజే శారు. దాత శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించి, స్వామి వారి చిత్రపటం బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు రాపేట రామకొండలరావు, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి

ఎంపీపీ కృష్ణారెడ్డి



మండల పరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కృష్ణారెడ్డి

గంగవరం : గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబిరత్నం అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లా డుతూ మండలంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్టు చెప్పారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు బేబిరత్నం మాట్లాడుతూ మండలంలో రహదారులు, పాఠ శాల అభివృద్ధికి కృషి చేసినట్టు తెలిపారు. గం గవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని జెడ్పీటీసీ చెప్పారు. మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు కె.ఎస్. ప్రభా కర్ మాట్లాడుతూ వ్యవసాయానికి 9 గంటల పాటు నిరంతరాయంగా కోతలు లేని విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. వైస్ఎంపీపీ గం గాదేవి మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి ఇబ్బం దులు పరిష్కరించాలని కోరారు. పలువురు ఎం పీటీసీ సభ్యులు, సర్పంచులు మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తహసీల్దార్ శ్రీనివా సరావు, ఎంపీడీవో లక్ష్మణరావు హామీ ఇచ్చారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలోని తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. అభివృద్ధి పను లపై 29 తీర్మానాలు చేశారు.వీటిలో ప్రధానంగా రహదారుల అభివృద్ధి, తాగునీటి సమస్యలు, మం డల పరిషత్ కార్యాలయ భవనం అభివృద్ధి తదితర అంశాలు ఉన్నాయి. ఎంఈవో మల్లేశ్వ రరావు, ఈఈ శ్రీనివాస్, నీతి ఆయోగ్ ప్రతినిధి హేమ మాధురి, డిప్యూటీ ఎంపీడీవో నరసింగ రావు, ఎంపీటీసీ సభ్యులు వెంకటలక్ష్మి, కనకలక్ష్మి, ఆదినారాయణ, పద్మావతి, సర్పంచ్‌లు కలుముల అక్కమ్మ, లక్ష్మి, మరిడమ్మ,శివ, పలు శాఖల అధికా రులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

217 మంది విద్యార్థులకు గొడుగుల పంపిణీ



తామరబ్బ యూపీ స్కూల్‌లో సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులు అందజేసిన గొడుగులతో విద్యార్థులు

దేవరాపల్లి: మండలం లోని చింతలపూడి, తామరబ్బ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యా ర్థులకు భగవాన్ సత్య సాయి సేవా సమితి సభ్యులు గొడుగులు పంపిణీ చేశారు. వర్షాకాలంలో గిరిజన గ్రామాల విద్యా ర్థులు పాఠశాలకు వచ్చే సమయంలో ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో భగవాన్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గొడుగులను అందజే సినట్లు సమితి సభ్యులు తెలిపారు. సోంపురం, కె.బొడ్డపాడు, తామరబ్బ, పల్లపుకోడాబు, బల్లిపురం, సమ్మెద, నేరెళ్లపూడి, చింతలపూడి పాఠశాలలకు చెందిన 217 మంది విద్యార్థిని, విద్యార్థులకు గొడుగులను శుక్రవారం పం పిణీ చేశారు. సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు కశిరెడ్డి అప్పలనా యుడు, జిల్లా గ్రామ సేవ సమన్వయకర్త బొడ్డు సుధాకర్ మౌళి, జిల్లా సేవా సహ సమన్వయకర్త కన్నూరు అప్పలనాయుడు, దేవరాపల్లి పూర్వపు మం డల ఇన్‌చార్జి ఆదిరెడ్డి చినకన్నబాబు, కోరుకొండ పెంటారావు, చింతలపూడి ఎంపీటీసీ బండి గౌరమ్మ, కొట్టాన రాంబాబు పాల్గొన్నారు.

నారుమడికి పైపాటుగా యూరియా వాడకం

అనకాపల్లి: ఐదు సెంట్ల వరి నారుమడి వేసిన 12–14 రోజులకు పైపాటుగా 2.5 కిలోల యూరియా వేసుకో వాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ డాక్టర్ సీహెచ్.ముకుందరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నారుమడి వేసిన 15 నుంచి 20 రోజులకు సెంటుకు 160 గ్రాముల చొప్పున కార్బో ఫ్యూరాన్ గుళికలు వేసుకోవాలి. రాగల ఐదు రోజులు అధిక ఉష్ణోగ్రతలు, తేలికపాటి జల్లులు ఉండే అవకాశం ఉన్నందున అవసరానికి మేరకు నీటి తడులు ఇవ్వాలి. నేరుగా వరి విత్తే పద్ధతిలో కలుప సమస్య అధికంగా ఉం టుంది. 20 రోజుల వరి పైరులో గడ్డి, వెడల్పాటి కలుపు సమస్య ఉన్నప్పుడు, బిస్పైరిబాక్ సోడియం ఎకరాకు 100 మి.లీల చొప్పున పిచికారీ చేయాలి. గడ్డి జాతి కలుపు ఎక్కువగా ఉన్నప్పుడు ఫినోక్సాప్రోప్ పి ఇ థైల్‌ను 350 మి.లీల చొప్పున ఎకరా పొలంలో పిచికారీ చేయాలి. పదును చూసుకుని మొదటి దఫా యరియా ఎకరాకు 25 కిలోల చొప్పున విత్తిన 15 నుంచి 20 రోజు లకు వేసుకోవాలి. మొక్కజొన్నలో అధిక దిగుబడినిచ్చే రకాలను కాని హైబ్రీడ్లను కాని వేసుకోవాలి. 30 రోజుల వయసు గల సజ్జ పైరులో 35 కిలోల యురియాను పైపాటుగా వేసుకోవాలి. కాయ తొలుచు పురుగు నివా రణకు క్లోరాంత్రినిలిప్రోల్ 0.3 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పూత దశలో నువ్వు పైరులో రసంపీల్చు పురుగులు ఆశించి వెర్రి తెగులును వ్యాప్తి చేసే అవకాశం ఉందని, నివారణకు డైమిథోయేట్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. నీటి ఎద్దడి లేకుండా తేలికపాటి తడి ఇవ్వాలి. చెరకులో ఆకు తెగులు నివారణకు డైమిథోయేట్ 2 మీ. లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు.